

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర - కంచిలి: మండలం కుమ్మరిలోగాం సచివాలయ అధికారులకు మహిళా సమైక్య రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి పుక్కల్ల అరేలమ్మ ఆధ్వర్యంలో పేదలకు మూడు సెంట్లు భూమితో పాటు ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం అందజేయాలని దరఖాస్తులు చేశారు. గత ప్రభుత్వం హయాంలో ఒక సెంటు భూమితోపాటు లక్ష ఎనభై వేల రూపాయిలను మాత్రమే ఇచ్చారన్నారు. అది దేనికోసం సరిపోతుందని ప్రశ్నించారు. కావున ప్రతీ పేదవానికి మూడు సెంట్లు భూమితో పాటు ఐదు లక్షల రూపాయలను ఇవ్వాలని అన్నారు. అలానే ఇచ్ఛాపురం నియోజకవర్గ సిపిఐ ఇన్‌చార్జ్ సాలిన నారాయణస్వామి మాట్లాడుతూ పేదలకు ఇల్లు మంజూరుపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని అన్నారు. వ్యవసాయ సంఘం సభ్యులు శివాజీ ప్రధాన్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ భారత్ మిషన్ లక్ష్యాలను సాధించాలి

- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం: ప్రతీ కుటుంబానికి సురక్షితమైన తాగునీరు జల్ జీవన్ మిషన్ ద్వారా అందించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పంచాయతీ రాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. జల్ జీవన్ మిషన్, స్వచ్ భారత్ మిషన్ గ్రామిన్, డిస్ట్రిక్ట్ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్ అంశాలపై ఆయన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌తో కలసి సోమవారం సమీక్షించారు. స్వచ్ భారత్ మిషన్ గ్రామిన్ ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రతను మెరుగు పరచుట, పరిశుభ్రమైన పరిసరాలను నిర్వహించుట, మహిళల ఆత్మ గౌరవానికి భంగం కలుగకుండా ప్రతీ ఇంటికి మరుగుదొడ్లు ఉండేటట్టు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీనికోసం పంచాయతీ రాజ్ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ప్రజలను చైతన్యవంతులుగా చేయాలని కోరారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ద్వారా భూగర్భ జలాలు పెంచే నిర్మాణాలు కట్టడాలు చేపట్టాలని తెలిపారు. జిల్లా పరిషత్ ద్వారా 15వ ఆర్థిక సంఘం నిధులతో పైపు లైన్లు, నీటి శుద్ధి యూనిట్లు ఏర్పర చాలని డ్వామా ద్వారా స్వయం సహాయక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు సహకారంతో వీటిపై ప్రజలను చైతన్య వంతులు చేయాలని పేర్కొన్నారు. జన సంచారం ఎక్కువగా ఉండే బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు, బహిరంగ ప్రదేశాలు, దేవాలయ ప్రదేశాలు, తదితర ప్రదేశాల్లో మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్ ఉండేటట్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జల్ జీవన్ మిషన్, స్వచ్ భారత్ మిషన్ గ్రామిన్, డిస్ట్రిక్ట్ వాటర్ అండ్ శానిటేషన్ మిషన్, ప్రపంచ మరుగుదొడ్లు దినోత్సవంపై ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఈ ఎహసాన్ భాషా పవర్ పాయింట్ ప్రజెం టేషన్ ద్వారా కలెక్టర్‌కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, డీపీఓ కె.భారతి సౌజన్య, జడ్పీ సీఈవో ఎల్ఎన్‌వి శ్రీధర్ రాజ, డీఆర్డీఏ పిడి కిరణ్ కుమార్, డ్వామా పిడి సుధాకర్, డిఎంహెచ్ఓ డాక్టర్ బి.మీనాక్షి, డిఐపిఆర్ఓ కె. చెన్నకేశవరావు, గ్రౌండ్ వాటర్ డిడి రమణమూర్తి, వ్యవసాయ శాఖ జెడి త్రినాధ స్వామి పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇప్పించండి

- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లండ వెంకటరావు

విశాలాంధ్ర - మెళియాపుట్టి: పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లండ వెంకటరావు డిమాండ్ చేశారు. సీపీఐ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సోమవారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లండ వెంకట్రావు ఆధ్వర్యంలో మెళియాపుట్టి మండలం మర్రిపాడు కె సచివాలయంలో ఇళ్ల స్థలాలు లేని వారితో విజ్ఞాపన పత్రాలను అందించే కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో 1 సెంటు చొప్పున ఇళ్లస్థలాల పట్టాలు ఇవ్వడం జరిగిందని, ఆయా ఇళ్లస్థలాలు పట్టణాలకు సుదూరంగా కొన్ని ప్రాంతాల్లోనైతే నివాసయోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించడం జరిగిందన్నారు. అందులో చాలామంది పేదలకు ఇప్పటివరకు ఇళ్లస్థలాలు చూపలేదన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికలకు ముందు పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున ఇళ్లస్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కూడా ముఖ్యమంత్రి అదేవిధంగా హామీ ఇస్తూ, ఇంటి నిర్మాణానికి రూ.4 లక్షల చొప్పున ఇస్తామని చెప్పడం జరిగిందని, ఆ ఇంటి స్థలాల కేటాయింపు పట్ల చంద్రబాబు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సానుకూలమేనని, సిమెంటు, ఇసుక, ఇటుక, ఇనుము, కంకర తదితర సామాగ్రి ధరలు పెరిగిన రీత్యా 5 లక్షలకు పెంచి గృహ నిర్మాణానికి మంజూరు చేయాలని, ఇసుకను కూడా ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణపై అవగాహన

విశాలాంధ్ర - కొత్తూరు: మండలంలోని సిరుసువాడ గ్రామంలో వివిధ తరహాల నేరాల నియంత్రణపై పోలీసులు అవగాహన సదస్సు నిర్వహించారు. సంపాదన చోరీ, రహదారి ప్రమాదాలు, సైబర్ నేరాల ఎలా ఎదుర్కోవాలి అన్న అంశాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీసులు ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో సీఐ ప్రసాదరావు, ఎస్ఐ అహమ్మద్ పాల్గొన్నారు.

పలాస జూనియర్ సివిల్ జడ్జ్ కోర్టు మెజిస్ట్రేట్‌గా మాధురి

విశాలాంధ్ర - పలాస: పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టు మెజిస్ట్రేట్‌గా యు.మాధురి ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటి వరకు ఇన్‌చార్జి మేజిస్ట్రేట్‌గా వ్యవహరించిన కోటబొమ్మాళి మేజిస్ట్రేట్ బిఎంఆర్ ప్రసన్న లత సోమవారం మేజిస్ట్రేట్ యు.మాధురికి తన బాధ్యతలను

అప్పగించారు. అనంతరం ఇరువురు న్యాయమూర్తులు పలాస బార్ అసోసియేషన్ ప్రతినిధులు, న్యాయవాదులతో సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడారు. వచ్చే జాతీయ లోక్ అదాలత్‌కు సహకరించాలని న్యాయవాదులను కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.విశ్వేశ్వరరావు, కార్యదర్శి పిండి వెంకట్రావు, సంయుక్త కార్యదర్శి జీఎంఎస్.అనిల్ రాజు, ఉపాధ్యక్షులు ఫయాజ్ అహ్మద్ (గని), సీనియర్ న్యాయవాదులు పి. లక్ష్మీనారాయణ, తాండ్ర మురళి మోహన్, కోత రజిని కుమార్, జి.ప్రభాకర్‌రావు, చిట్టిబాబు, తేజేశ్వరరావు, రవికుమార్ శ్యామ్, కె.దేవరాజు, విగ్నేశ్వరరావు, సూపరింటెండెంట్ కృష్ణారావు, గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడొద్దు అండగా ఉంటాం: తిలక్

విశాలాంధ్ర - టెక్కలి: కూటమి నాయకులు బరితెగించి వైసీపీ నాయకులు, కార్యకర్తలపై అక్రమంగా కేసులు బనాయిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, కార్యకర్తలు, నాయకులు ఎవరు అధైర్య పడవద్దని పార్టీతోపాటు తాను ప్రతిఒక్కరికీ అండగా ఉంటానని టెక్కలి నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి పేరాడ తిలక్ అన్నారు. కూటమి నాయకులు ఇచ్చిన తప్పుడు ఫిర్యాదులతో టెక్కలికి చెందిన 25మంది వైసీపీ నాయకులు, కార్యకర్తలకు పోలీసులు 41ఎ నోటీసులు ఇవ్వడంతో ఆ నాయకులు, కార్యకర్తలను తిలక్ సోమవారం కలిసి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో నరసింగ నాథ్ సాబ్‌తో, అట్ల రాహుల్, బమ్మిడి తులసీరావు, కే.జీవన్, బెండి ఉదయ్, చింతాడ బాలకృష్ణ, దాసరి మదీన్, రమణ బాబు, బొడ్డ రాజేష్, భుజంగరావు, పాపారావు, నందిగామ ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, సర్పంచ్ పోలాకి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అశోక్‌కు టీడీపీ నేతలు అభినందన

విశాలాంధ్ర - కవిటి: శాసనసభలో ప్రభుత్వ విప్‌గా నియమితులైన ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్‌కు కవిటి మండల టీడీపీ నాయకులు అభినందనలు తెలిపారు. ఈ మేరకు అమరావతి వెళ్లిన నేతలు ఆయనను కలిసి పుష్పగుచ్ఛం, జ్ఞాపికను అందజేశారు. ఎమ్మెల్యే అశోక్‌ను ప్రభుత్వ విప్‌గా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌కు, మంత్రి నారా లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సీపాన వెంకటరమణ, సంతోష్ కుమార్ పట్నాయక్, మాజీ జడ్పీటీసీ పొందల క్రిష్ణారావు, మణిచంద్ర. ప్రకాష్, కోర్రాయి వాసు యాదవ్, బాస్ దేవ్ రౌలో, భీమారావు రౌలో, పుల్లట రాజు తదితరులు పాల్గొన్నారు.

పేదలకిచ్చిన హామీలను 'చంద్రబాబు' నెరవేర్చాలి

'సీపీఐ' ఆధ్వర్యంలో ఇళ్ళ స్థలాల కోసం అర్జీలు

విశాలాంధ్ర - నరసన్నపేట: రాష్ట్ర కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు పేదలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొన్న శ్రీని వాసరావు డిమాండ్ చేశారు. సోమవారం నరసన్నపేట, జమ్ము పంచాయతీల సచివాలయాల్లో కార్యదర్శులకు సీపీఐ ఆధ్వర్యంలో పేదల ఇళ్ళ స్థలాల కోసం, ఇళ్ళ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని అర్జీలను ఇవ్వటం జరిగింది. అనంతరం కొన్న శ్రీని వాసరావు మాట్లాడుతూ పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో పేదలకు 5సెంట్లు స్థలం ఇస్తామని ఎన్నికల ముందు హామీ ఇవ్వటం జరిగిందని తెలిపారు. అలాగే పేదలు ఇళ్ళు నిర్మాణం చేసుకుంటే రూ.5 లక్షలు అందజేస్తామని చెప్పారని అన్నారు. అంతేకాక పేదలు ఇళ్ళు నిర్మాణం చేసుకుంటే వారికి సిమ్మెంటు, ఇసుక, ఐరన్ తదితర సామగ్రి ప్రభుత్వమే ఉచితంగా సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు నెయ్యిల నారాయణరావు, ఎన్.టి.వి. మధుసూధనరావు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు బానిస కావద్దు : సీఐ

విశాలాంధ్ర - మందస: విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి జీవితాలు బలి చేసుకోవద్దని, వాటికి బానిస కావద్దని సోంపేట సీఐ ఎం.తిరుపతి అన్నారు. సోమవారం మందస ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సంకల్పం కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమ శిక్షణతో మెలిగి ఉన్నత స్థాయికి ఎదగాలని, చెడు అలవాట్లకు బానిస కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పోలీసు స్టేషన్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో మౌళిక సదుపాయాలు కల్పిస్తాం

- కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: జిల్లా లోని గ్రంథాలయాల్లో మౌలిక వసతుల కల్పిస్తామని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అన్నారు. జిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన 57వ జాతీయ గ్రంధాలయ వారోత్సవాలకు ఆయన హాజరయ్యారు. ఎర్రన్న విద్యా సంకల్పం కింద జిల్లా కేంద్ర గ్రంథాలయానికి పుస్తకాల బీరువాతో పాటుగా పోటీ పరీక్షలకు అవసరమైన పుస్తకాలను బహుకరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ యువత ఎక్కువగా ప్రస్తుత పరిస్థితులలో గ్రంథాలయాలకి వచ్చి చదువుకుంటున్నందున ఎర్రన్న విద్యాసంకల్పం కింద పోటీపరీక్షలకు అవసరమైన పుస్తకాలు సమకూర్చినట్లు తెలియ జేసారు. కేంద్ర గ్రంధాలయానికి అవసమైన మౌళిక సదుపాయలు కల్పిస్తామన్నారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ గ్రంధాలయంలో విద్యార్థులు పుస్తకాలు చదివి ప్రభుత్వ పోటీ పరీక్షలలో విజయాన్ని సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఉత్తమ గ్రంథపాలకులు ఎం.చంద్రశేఖర్, జి.గోవింద రావు, కె.చిరంజీవులు, ఎస్.చాయారతన్, కాళ్ళ రాజు, ఎస్.వీ.రమణ మూర్తిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా కేంద్ర గ్రంధా లయ డిప్యూటీ లైబ్రేరియన్ వివిజీఎస్ శంకర రావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ భాస్కర రాజా, టీడీపీ నాయకులు మెండ దాసు నాయుడు, సుజాత, పలువురు గ్రంధాలయాధికారులు పాల్గొన్నారు.

మత్స్యకార భరోసా మంజూరుపై హర్షం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: సముద్రంలో చేపల వేటకు వెళ్ళిన ప్రతి మత్స్యకారుడికి మత్స్యకార భరోసా మంజూరు చేస్తామని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి అసెంబ్లీ సమావేశంలో ప్రకటించడం హర్షనీయమని జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సూరాడ దాసురాజు అన్నారు. గత ప్రభుత్వం హయాంలో మత్స్యకారేతరులకు మత్స్యకార భరోసా మంజూరు చేశారని, అటువంటి వ్యక్తులకు ఈ ప్రభుత్వంలో చెల్లదని, నిజమైన మత్స్యకారులకు ఈ పథకం మంజూరు చేయడం జరుగుతుందని అసెంబ్లీ సమావేశంలో రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు నాయుడు ప్రకటించడం ఆనందదాయకమన్నారు. అలాగే మత్స్యకారులకు కావలసిన వలలు ఫైబర్ తెప్పలు, బోట్లు, ఇతర పరికరాలు 80% శాతం సబ్సిడీపై మంజూరు చేస్తామన్నారని అన్నారు.

పూర్తి స్థాయిలో ప్రజా ఫిర్యాదులు పరిష్కరించాలి

విశాలాంధ్ర -శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: అర్జిదారులు సంతృప్తి చెందేలా ప్రజా ఫిర్యాదులు పూర్తి స్థాయిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి పోలీసు అధికారులను ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వర్ రెడ్డి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల స్వీకరణ (మీకోసం) కార్యక్రమంలో ప్రజల నుండి 50 వినతులు స్వీకరించి వృద్ధులు, వికలాంగుల వద్దకు జిల్లా ఎస్పీ వెళ్ళి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయా ఫిర్యాదులపై చట్ట పరిధిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం)" నందు వివిధ రకాల సమస్యలతో వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి స్వీకరించి వారి సమస్యలను విని, సానుకూలంగా స్పందించి, వారి సమస్యలపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కారం అందిస్తామని భరోసా ఇచ్చారు.

8 మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర -జలుమూరు: పాతపట్నం మండలం అంతరాబ రోడ్డు జంక్షన్ వద్ద అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసినట్లు పాతపట్నం ఎస్సీబీ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే.శ్రీనివాసరావు తెలిపారు.

ఆయన వద్ద ఎనిమిది క్వార్టర్ బాటిల్స్ స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు తెలిపారు. ఆదివారం రాత్రి వ్యక్తి పట్టుబడగా సోమవారం అరెస్ట్ చేసినట్లు తెలిపారు. శ్రీనివాసరావుతోపాటు ఎస్సై సిబ్బంది పాల్గొన్నారు.

సివిల్ సప్లై హమాలీల సమస్యలు పరిష్కరించండి

- సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిక్కాల

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: సివిల్ సప్లై హమాలీల సమస్యల పరిష్కారానికి చొరవ చూపి పరిష్కరించాలని ఏపీ సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిక్కాల గోవిందరావు డిమాండ్ చేశారు. సోమవారం హమాలీలు స్థానిక సివిల్ సప్లై డీఎం కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి అనంతరం నినాదాలు చేస్తూ జెడ్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో జేసీకి వినతి పత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా చిక్కాల గోవింద రావు మాట్లాడుతూ గత యేడాది డిసెంబర్‌తో హమాలీల కూలీ రేట్ల అగ్రిమెంట్ ముగిసినా, నాటి నుంచి నేటి వరకు 11 నెలలుగా కొత్త కూలీ రేట్ల అగ్రిమెంట్ చేయడానికి రాష్ట్ర కార్పొరేషన్ అధికారులు, ప్రభు త్వం కాలయాపన చేయడం తగదన్నారు. పదవీ విరమణ చేసిన హమాలీల పిఎఫ్ డబ్బులు కూడా సకాలంలో రావడం లేదని వాపోయారు. కొత్తగా చేరిన వారి పేర్లు రికార్డులో నమోదు చేసి పిఎఫ్ అమలు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. రెండు ఏళ్లకు ఒకసారి ఇచ్చే మూడు జతల యూని ఫాంలు కూడా సకాలంలో అందడం లేదని, వాటి టైలరింగ్ చార్జీలు కూడా ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ గొడౌన్‌లు లేని మండల కేంద్రాలలో సొంత కార్పొరేషన్ గొడౌన్‌లు నిర్మించాలని, హమాలీల డిమాండ్‌లను పరిష్కరించాలని కోరారు. ఈ ధర్నాలో సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు శ్రీమన్నారాయణ, ఎంఎల్ఎస్ పాయింట్ మేస్త్రీలు గౌరీశంకర్, కృష్ణారెడ్డి, రామారావు, సీహెచ్.సతీష్, డి.దుర్యోధన, రాము, సీతయ్య, కామరాజు పాల్గొన్నారు. సివిల్ సప్లై హమాలీల పోరాటానికి మున్సిపల్ వర్కర్స్ జిల్లా గౌరవాధ్యక్షులు టి.తిరుపతిరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.అప్పరాజు, అధ్యక్షులు వేణుగోపాలరావు తదితరులు సంఘీభావం తెలిపారు.

6వ రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

- మున్సిపల్ కార్యాలయం వద్ద అర్ధనగ్న ప్రదర్శన
- అధికారులు సమస్య పరిష్కరించకపోతే పోరాటం ఉధృతం

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్: ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) అనుబంధ సంఘ ఆధ్వర్యంలో శానిటరీ మేస్త్రీలను విధుల్లోకి తీసుకోవాలని లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామని మున్సిపల్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు టి.తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి కళ్యాణి అప్పలరాజు, అధ్యక్షుడు కె.వేణుగోపాల్‌రావు మున్సిపల్ అధికార యంత్రాంగాన్ని హెచ్చరించారు. మున్సిపల్ శానిటరీ మేస్త్రీలు, పారిశుధ్య కార్మికులు 6 రోజులు నుంచి సమ్మెలో ఉన్నారని, ఊరు, వాడ దుర్వాసన విరజల్లుతున్నా సమస్యలు పరిష్కరిం చకపోవడం అన్యాయమన్నారు. శ్రీకాకుళం నగర పాలక సంస్థ కార్యాలయం దగ్గర అర్ధ నగ్నంగా ఆందోళనలు చేశారు. సమస్య పరిష్కారం చేసి ముగ్గురు శానిటరీ మేస్త్రిలను విధుల్లోకి తీసుకొని యెడల పోరాటం ఉధృతం చేస్తామని మున్సిపల్ నాయకులు తెలిపారు. ఈ కార్య క్రమంలో మేస్త్రీల సంఘం అధ్యక్షుడు ముద్దాడ రామారావు, అల్లు రవి, తొంపాల షణ్ముఖరావు, మున్సిపల్ యూనియన్ నాయకులు జె.గురుమూర్తి, ఎన్.పార్థ సారథి, ఆర్.గణేష్, అర్జీపెద్ద మనేంద్ర, తారక, డి.రమణ, రసూల్, తారక, సోగ్గాడు, అర్జీ గణేష్, కె.తిరుమలరావు, సీతమ్మ, అర్జీ లక్ష్మి, సరస్వతి సోషల్ మీడియా ప్రతినిధి అరుగుల రమణ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాల్లో కార్తీకం సందడి

విశాలాంధ్ర - పోలాకి: మండలంలో పలు ఆలయాల్లో కార్తీక సందడి నెలకొంది. కార్తీకం మూడవ సోమవారం సందర్భంగా పోలాకి, నరసాపురం, ఇందిరానగర్, వెదుళ్లవలస తదితర ప్రాంతాల్లో ఏకాహం భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామ ప్రాంతాల నుండి భజన కళాకారులు రామాలయాల్లో కీర్తనలు ఆలపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సేవా సంఘం ఏర్పాటు చేసిన ఏకాహం కార్యక్రమంలో వాల్తేర్, గొల్లలవలస, తలసముద్రం, గాతలవలస, గోరువానిపేట తదితర గ్రామాల నుండి భజన బృందాలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు కొర్లన చిన్నప్పన్న, లాడి శశిభూశనరావు, ఓరాన కసవయ్య, కె.యర్రన్నాయుడు, బి.ఆదినారాయణ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సేవా సంఘం తదితరులు పాల్గొన్నారు.

కంబాలపేటలో అన్నసమారాధన

విశాలాంధ్ర - రణస్థలం: కార్తీక మాసం మూడవ సోమవారం సందర్భంగా బంటుపల్లి పంచాయతీ కంబాలపేటలో వెలసియున్న శ్రీ ఎండల మల్లిఖార్జున స్వామి ఆలయ సన్నిధి వద్ద అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ఇఆర్) తనయుడు తేజ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో సుమారు ఆరువేల మంది భక్తులు పాల్గొని మల్లిఖార్జున స్వామిని దర్శించుకొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నడుకుదిటి రజని, మాజీ జెడ్పీటీసీ గొర్లె లక్ష్మణరావు, కోష్ట మాజీ సర్పంచ్ పిసిని జగన్నాథం నాయుడు, కమిటీ సభ్యులు వెలిచేటి సురేష్ కుమార్, రాయుడు, సుధాకర్ కుమార్, రాజశేఖర్, ముంగం రమణ, గోపిన కృష్ణారావు, పిసిని అసిరప్పడు, అప్పలనాయుడు, ముంగం చిన్నారావు, పరిసర గ్రామ పెద్దలు వి.జె.ఎస్.ఎల్.పి. మౌళి, మన్నె వరాహమూర్తి, గురాల రఘునాద్, జి.త్రినాధరావు, మన్నె లక్ష్మీ ప్రసాద్ పాల్గొన్నారు.

జనవరి 5న హైందవ శంఖారావం

విశాలాంధ్ర - రణస్థలం: విజయవాడలో జనవరి 5న జరగబోయే హైందవ శంఖారావానికి సన్నద్ధం చేయడానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర ప్రాంత వీహెచ్‌పీ ధర్మప్రసార ప్రముఖ్ పొగిరి సూర్య నారాయణ మాట్లాడుతూ హైందవ శంఖారావానికి లక్షలాదిగా ప్రజలు హాజరు కావాలని పిలుపునిచ్చారు. అలాగే దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి కల్పించాలని, దేవాలయాల ఆస్తులు

అన్యాక్రాంతం కాకుండా గట్టి చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సంపర్క్ ప్రముఖ్ మేడూరి శేషగిరిరావు, వీహెచ్‌పీ జిల్లా దర్మ ప్రసార సహ ప్రముఖ్ వీహెచ్‌పీ రణస్థలం ధర్మ రక్షక్ బొంతు సాయికుమార్, కిల్లారి శేఖర్, నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఒడియా పోస్టులు డీఎస్సీలో భర్తీ చేయాలి: మంత్రికి వినతి

విశాలాంధ్ర - కవిటి: ఒడియా ఐటీడీఏ పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను డీఎస్సీలో భర్తీ చేయాలని రాష్ట్ర గిరిజన, శిశు, మహిళ సంక్షేమశాఖ మంత్రి జి.సంధ్యారాణిని అపోట రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భాస్కర్ పాడీ, బృందావన్ దొళాయి కోరారు. ఈ మేరకు సోమవారం అపోట సభ్యులు అమరావతిలో ఆమెను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒడియా గిరిజన పిల్లల కొరకు ఐటీడీఏ పరిధిలో కంచిలి, సోంపేట, మందస మండలాల్లో నడుస్తున్న మూడు ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, 8 ప్రాథమిక ఒడియా మాధ్యమం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో నియమించిన తెలుగు సీఆర్టీలను తొలగించి వారి స్థానంలో ఒడియా సీఆర్టీలను నియమించి ఒడియా లాంగ్వేస్టిక్ మైనార్టీ విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

అలాగే 2012,14,18 డీఎస్సీలో నోటిఫై చేయని 34 ఒడియా ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను 2024 డీఎస్సీ ద్వారా భర్తీ చేసి గిరిజన పాఠశాలల్లో ఉపాధ్యాయుల లోటును తీర్చాలని కోరారు. కాంట్రాక్టు బెసిస్ ఒడియా ఉపాధ్యాయులను నియమించుటకు అవసరమైన బడ్జెట్ విడుదల చేస్తానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన ఎమ్మెల్యే అశోక్‌కు అభినందనలు తెలిపారు.

స్థాపితం: 1952
విశాలాంధ్ర
తెలుగు జాతీయ దినపత్రిక
విలేకరులు కావలెను
విశాలాంధ్ర దినపత్రికకు శ్రీకాకుళం జిల్లాలో ఈ కింది తెలపబడిన మండలాలకు విలేకరులు కావలెను. విశాలాంధ్రలో జర్నలిస్టుగా పనిచేయాలన్న ఆసక్తి గల వారికి అవకాశం కల్పించబడును.
కావాల్సిన ప్రాంతాలు :
లావేరు, జి.సిగడాం, ఎచ్చెర్ల, శ్రీకాకుళం (కలెక్టరేట్, అరసవిల్లి, రూరల్ మండలం), గార, బూర్జ, సారవకోట, పాతపట్నం, కోటబొమ్మాళి
సంప్రదించవలసిన నెం :
సనపల రమేష్, జిల్లా బ్యూరో చీఫ్
7569642555

సారవకోట శివాలయంలో భక్తులు భజన గేయాలు

విశాలాంధ్ర - జలుమూరు : కార్తీక మూడవ సోమవారం పర్వదిన సందర్భంగా చరిత్ర కలిగిన మండల కేంద్రం సారవకోట శ్రీ ఉమా త్రైలోకేశ్వర స్వామి ప్రాంగణంలో అనేక గ్రామాల నుండి భజన బృందాలు వచ్చి రెండు గంటలు చొప్పున వారు ప్రతిభ కనబరచడం భక్తులకు ఆకట్టుకున్నాయి. గత 19 సంవత్సరాలుగా హనుమాన్ భక్త సమాజం ఆధ్వర్యంలో ఈ బృహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. మన సాం ప్రదాయాలు సిద్ధాంతాలు భావి తరాలకు తెలియజేసే విధంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు భక్త సమాజం సభ్యులు వాన ఎర్రయ్య స్వామి తెలిపారు. ఇక్కడ ఆలపించే గేయాలు ఆలయానికి వచ్చే ప్రతి భక్తుల్ని ఆకట్టుకున్నాయి.

అపార్ నమోదు విద్యార్థి భవిష్యత్తులో అత్యంత కీలకం

- ఆధార్‌లో తప్పలు ఉంటే సరిదిద్దాలి
- జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర - శ్రీకాకుళం : అపార్ నమోదు విద్యార్థికి భవిష్యత్తులో అత్యంత కీలకం అని, విద్యార్థుల అపార్ ఐ.డి లు నమోదు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు జూనియర్ కళాశాలలు 114 ఉండగా అపార్ కార్డు నమోదు తక్కువ శాతం ఉండడం, అందులో శ్రీకాకుళం ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో 1277 మంది బాలికలకు అపార్ కార్డు నమోదు చేయవలసి ఉండగా తక్కువ శాతం నమోదు అయిన కారణంగా సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, విద్యాశాఖ, ఆర్ఐఓ, డివిఈవో, మున్సిపల్ కమిషనర్, కళాశాల ప్రిన్సిపాల్ తో కలసి శ్రీకాకుళం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరుగుతున్న ప్రక్రియను పరిశీలించి, పలువురు బాలికలకు సంబంధించిన అపార్ ప్రక్రియ వెబ్ సైట్ లో పరిశీలించి వేగవంతం చేయాలని సూచనలు అందజేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 'అపార్' ఐ.డి లు జేనరేట్ చేయడంలో ఆధార్ లో ఎటువంటి సమస్యలు ఉన్న త్వరితగతిన పరిష్కరించి 'అపార్' ఐ.డిలు వేగవంతం చేయాలన్నారు.

'అపార్' నమోదు అనేది విద్యార్థికి భవిష్యత్తులో అత్యంత ఉపయోగకరమైన ప్రక్రియ కాబట్టి పిల్లలకు సహాయపడుతూ పూర్తి చేయాల్సిన భాద్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు. జిల్లాలో 1వ తరగతి నుండి 10వ తరగతి వరకు 'అపార్' నమోదు ప్రక్రియలో మనం 80శాతం పూర్తిచేశామని, ఇది అందరి కృషి వల్లనే సాధ్యపడిందన్నారు. మిగిలిన 20శాతం మైలురాయిని దాటాలంటే మరింత శ్రద్ధ, కృషి అవసరమన్నారు. ఈ 'అపార్' పరిశీలనా కార్యక్రమంలో విద్యాశాఖాధికారి తిరుమల చైతన్య, ఆర్.ఐ.ఓ దుర్గారావు, డివిఈఓ తవిటి నాయుడు, మునిసిపల్ కమీషనర్ పివివిడి ప్రసాద రావు, బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. కృష్ణవేణి కళాశాల సిబ్బంది తదితరులు హాజరైయారు.

నిర్వాసితుల గ్రామంలో మౌలిక సదుపాయాలు కల్పించండి

విశాలాంధ్ర - మెలియాపుట్టి : ఆఫ్షోర్ రిజర్వాయర్ నిర్వాసితులకు కేటాయించిన టెక్కలిపట్నం తదితర గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించే చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ నాయకులు శ్రీకాకుళంలో జాయింట్ కలెక్టర్ వారికి కలిసి విజ్ఞాపన పత్రాన్ని అందించారు. దీనికి సంబంధించిన వివరాల్లోకి వెళ్తే పాతపట్నం నియోజకవర్గం, మెలియపుట్టి మండలం, చీపురుపల్లి పంచాయితీ, ఆఫ్సోర్ రిజర్వాయర్ నిర్వాసితులకు కేటాయించిన స్థలాలలో కొంతమంది ఇల్లు నిర్మించుకున్నప్పటికీ నేటికీని అక్కడ రోడ్లు, డ్రైనేజీలు, త్రాగునీరు, వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాలు లేక అక్కడ ప్రజలు తెలుగు ఇబ్బందులకు గురవుతున్నారని, పాతపట్నం నియోజకవర్గ జనసేన పార్టీ నాయకురాలు కొరికాన భవాని సూచన మేరకు ప్రజా ఫిర్యాదులు పరిష్కార వేదికలో జాయింట్ కలెక్టర్ వారికి సోమవారం నాడు కలిసి విషయాన్ని విన్నవించి, అక్కడ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నిర్వాసితుల తరఫున వినతి పత్రం అందజేయడం జరిగిందని జనసేన పార్టీ మండల నాయకులు దుక్క బాలరాజు, తిరునగరి ప్రసాద్, దొర, శోభన్, విజయ్ దొర, మహేష్, చంద్రశేఖర్, రాజారావు తదితరులు ఉన్నారు.

జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్)గా బాధ్యతలు చేపట్టిన కె.వి రమణ

స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా జి. సీతా రామరావు

విశాలాంధ్ర - శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : శ్రీకాకుళం జిల్లా పోలీసు శాఖ అదనపు ఎస్పీ (అడ్మిన్) గా కెవి రమణ సోమవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయం నుండి సాధారణ బదిలీల్లో భాగంగా జిల్లా అదనపు ఎస్పీ గా బదిలీ పై వచ్చారు. అదేవిధంగా జిల్లా స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ గా జి సీతా రామ రావు సోమవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు. జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) గా స్వీకరించిన కెవి రమణ, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ జి సీతా రామ రావు ఇరువురు బాధ్యతలు చేపట్టిన అనంతరం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి ని జిల్లా పోలీస్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను అందజేశారు. కార్యాచరణతో ఎటువంటి కాలయాపన లేకుండ పోలీస్ సిబ్బందికి సంబంధించి పెండింగ్ ఫైళ్లను వేగంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తెలిపారు. అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన కెవి రమణ వారిని పలువురు పోలీసు అధికారులు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను, పూల మొక్కలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

21న బహిరంగ వేలం

విశాలాంధ్ర - పార్వతీపురం టౌన్ : స్థానిక పురపాలక సంఘమునకు సంబంధించి 2024-25 నుండి 2026-27 ఆర్థిక సంవత్సరములకు గాను అనగా జూలై 2024 సంవత్సరం నుండి జూన్ 2027 వ సంవత్సరం వరకు తోటపల్లి హెడ్ వాటర్ వర్క్సు వద్ద గల కొబ్బరి, జీడి, మామిడి చెట్ల ఫలసాయము అనుభవించు కొను హక్కును పొందు నిమిత్తము అలాగే పుర పాలక సంఘం ఆధీనములో యున్న ఐ.డి. యస్.యమ్.టి. షాపు రూములలో ప్రస్తుతము ఖాళీగా యున్న 22,32,34, 35,44,46, 48 షాపులను నిబంధనల ప్రకారము గుత్తకు ఇచ్చుటకు ఈ నెల 21వ తేదీన కార్యాలయ ఆవరణ యందు బహిరంగ వేలం నిర్వహించబడునని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరాజు తెలిపారు.

అర్జీలు పెండింగ్‌లో లేకుండా చూడాలి

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులకు ఆదేశాలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం : అర్జీలు పెండింగ్ లో లేకుండా చూడాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో అర్జీ దారులు నుండి కలెక్టర్ తో పాటు జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అర్జీలు స్వీకరించారు. స్వీకరించిన అర్జీలలో అత్యధికంగా రెవెన్యూ సమస్యలపై 30, పంచాయతీ రాజ్ సమస్యలపై 12 అర్జీలను స్వీకరించారు. సోమవారం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికకు 73 ఫిర్యాదులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డిఆర్డిఎ పిడి కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్.ఎన్.వి.శ్రీధర్ రాజ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హరహర మహాదేవ సంభోశంకరా...భక్తులతో కిటకిట లాడిన శివాలయాలు

విశాలాంధ్ర - సంతబొమ్మాళి : కార్తీకమాసం మూడో సోమవారం సందర్భంగా మండలం లోని శివాలయాలు హర హర మహాదేవ శంభోశంకరా అంటూ శివ నామ స్మరణ తో హోరెత్తాయి. వేకువ జామునుంచే శివాలయాలలో భక్తులు బారులు తీరారు. సంతబొమ్మాళి ఉమా పాలేశ్వర స్వామి ఆలయం లో వేకువ జామున రెండు గంటల నుంచే ఉమా పాలేశ్వర స్వామి కి పూజలు ఆరంభమాయ్యాయి అలాగే కాపు గోదయవలస శివ సన్నిధిలో పరమ శివునికి విశేష పూజలు నిర్వహించారు. మూలపేట ముక్తేశ్వర స్వామి ఆలయంలో వేలాది మంది భక్తు లు స్వామి ని పూజించారు. బోరుభద్ర, డీజీపురం, నౌపడ, పాలనాయుడు పేట వల్లేవలస, వడ్డివాడ భావనపాడు, సున్నాపల్లి తదితర గ్రామాల్లో ని శివాలయాలు భక్తులు తో కిటకిట లాడాయి.సంతబొమ్మాళి ఉమా పాలేశ్వర స్వామి సన్నిధిలో మహా అన్న సమారాధన కార్యక్రమం జరిగింది సంతబొమ్మాళి పంచాయతీ లోని భక్తులు తో రావివలస ఎండల మల్లన్న స్వామి దర్శనం చేసే వేలాది మంది భక్తులు ఈ కార్యక్రమం లో పాల్గొని ప్రసాదం స్వీకరించారు. అలాగే ఆకాశలక్కవరం ఉమా మలికేశ్వర స్వామి ఆలయం లో మహా అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలుఆలయాలలో భజనలు నిర్వహించారు.

ఉన్నత శిఖరాలు అధిరోహించండి

మండల విద్యాశాఖ అధికారులు దేవేందర్రావు, పద్మనాభంలు

విశాలాంధ్ర - మెలియపుట్టి : గ్రంథాలయాలలో వ్యక్తిత్వ వికాసం, విజ్ఞానం, తదితర కాంపిటేటివ్ తరహా పుస్తక పఠనాన్ని యువత అలవర్చుకొని తద్వారా జరిగే పోటీపరీక్షలలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరో హించాలని విద్యాశాఖధికారులు దేవేంద్రావు, పద్మనాభంలు అన్నారు. శాఖగ్రంథాలయ అధికారిని అనురాధ ఆధ్వర్యంలో జరుగుతున్న 57వ గ్రంథాలయ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల కేంద్రంలో గల స్థానిక గ్రంధాలయంలో యువతపై మాదకద్రవ్యాల ప్రభావం అంశంపై జరిగిన వ్యాసరచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యాశాఖధికారులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పాఠ్యాంశాలతోపాటు గ్రంధాలయాలలో పుస్తక పఠనాన్ని అలవర్చుకొని తద్వారా విజ్ఞానం పెంపొందించుకోవచ్చున్నారు. అనేక అంశాలను విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖధికారులు దేవేంద్రావు, పద్మనాభంలు తోపాటు స్థానిక గ్రంథాలయధికారిని అనురాధ, మహిళా పోలీస్ సనపల భారతి, నలంద పబ్లిక్ స్కూల్ కు సంబంధించి ఉపాధ్యాయులు స్వాతి, విద్యార్థులు, స్థానిక యువత తదితరులున్నారు.

20 న విభిన్న ప్రతిభా వంతుల జిల్లా స్థాయి ఆటల పోటీలు

విశాలాంధ్ర - శ్రీకాకుళం టౌన్ : డిసెంబర్ 3న అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 20 వ తేదీన జిల్లా లోని విభిన్న ప్రతిభా వంతులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు విభిన్న ప్రతిభా వంతులు, హిజ్రాలు మరియు వయో వృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు కె. కవిత తెలిపారు. స్త్రీ, పురుషులకు వేరు వేరుగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20 వ తేదీ ఉదయం 10 గంటలకు కలెక్టర్ బంగ్లా దరి డచ్ బిల్డింగ్ వద్ద మైదానంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఆటల పోటీల్లో జిల్లా లోని విభిన్న ప్రతిభా వంతులు పాల్గొని ప్రతిభ కనబర్చాలని ఆమె కోరారు.

జాతీయ గ్రంథాలయ వారోత్సవాలకు ఎంపీ రామ్మోహన్ నాయుడుకి ఆహ్వానం

విశాలాంధ్ర - టెక్కలి : 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థకు కేంద్ర మంత్రి ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు ని ఆహ్వానించి, మర్యాదపూర్వకంగా గ్రంథాలయ అధికారులు కలుసుకున్నారు. అనంతరం పాఠకులు పడుతున్న ఇబ్బందులు గురించీ, లైబ్రరీ అభివృద్ధి గురించి రామ్మోహన్ నాయుడు తో వివరించారు. ఆయన దీనికీ సానుకూలంగా స్పందించి త్వరలోనే తమ సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారులు పాల్గొన్నారు.

తునిలో బెలగాం యువకుడు మృతి

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలం బెలగాం గ్రామానికి చెందిన జీరు ధనుంజయ (30) అనే యువకుడు తునిలో డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఆదివారం రాత్రి పని ముగించుకుని తన ద్విచక్ర వాహనంపై వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన అతన్ని స్థానికులు ఆసుపత్రికి తరలింగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. అతనికి బార్య, రెండు సంవత్సరాల పాప ఉంది. బార్య, బంధువులు రోదిస్తున్నారు. అతని మృతిలో బెలగాంలో విశాదచాయలు అలుముకున్నాయి.

కటక్ బాలి యాత్రకు పలాస బృందం

విశాలాంధ్ర - పలాస : ఒడిస్సా ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏడు రోజులు పాటు నిర్వహించే బాలి యాత్రకు సోమవారం పలాస నుండి డా. జీవితేశ్వరరావు, డా.హెచ్‌వి దొర, బొడ్డేపల్లి శ్రీరామ్, బి నేతాజీ, చందు భరద్వాజ్‌ల బృందం బయలుదేరింది. ఇటీవల శ్రీముఖలింగంలో నిర్వహించిన బాలియాత్ర విజయవంతమైందని, వచ్చే ఏడాది నిర్వహించే బాలి యాత్ర మరింత విజయవంతం చేసేందుకు అధ్యయనం చేసేందుకు కటక్ బాలి యాత్రకు వెళ్తున్నామని బృందం సభ్యులు డా. జీవితేశ్వర రావు తెలిపారు.

గ్రామాల్లో సీసీ రోడ్డు ఏర్పాటు

విశాలాంధ్ర - కంచిలి : మండలం ముండాల గ్రామం లో మూడు లక్షల రూపాయల వ్యయం తో సీసీ రోడ్డు ని ఏర్పాటు చేశారు. దీని పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ రమ్ముల పైల రామారావు, సుధం కన్ను గ్రామస్తులు పాల్గొన్నారు.

కొజ్జీరియాలో దోమల నివారణకు చర్యలు

విశాలాంధ్ర - కవిటి : కవిటి మండలంలోని కొత్త కొజ్జీరియా గ్రామంలో ఇటీవల జ్వరాలు మరియు కీళ్ల నొప్పులతో అధికమంది ప్రజలు బాధ పడుతున్నారని ఎమ్మెల్యే అశోక్‌కు విన్నవించగా ఎమ్మెల్యే డీఎంహెచ్‌వో మీనాక్షికి ఫిర్యాదు చేయగా సోమవారం జిల్లా మలేరియా అధికారి సత్యనారాయణ ఆధ్వర్యంలో వైద్య బృందం కొత్త కొజ్జీరియా గ్రామం వచ్చి ఇంటింట సర్వే చేసి అనుమానం ఉన్న 9 మంది జ్వర పీడితులను గుర్తించి మలేరియా పరీక్షలు నిర్వహించారు. వీరిలో ఎవరికి పాజిటివ్ రానప్పటికీ 4 సీర శాంపిల్ను చికున్ గున్యా పరీక్షలు కోసం రిమ్స్‌కు పంపించినట్లు తెలిపారు. ముఖ్యంగా నీరు నిల్వ, మురికి పేరుకుపోవడం సమస్యకు కారణం అని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలియజేశారు. అలాగే దోమల నివారణ చర్యల్లో భాగంగా యాంటీ లార్వా ఆప్రేషన్ మరియు ఫాగింగ్ చేయించారు. అలాగే స్థానికి పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ పి.రాకేష్ ఆధ్వర్యంలో 'మెడికల్ క్యాంపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ మలేరియా అధికారి శ్రీనివాసరావు, వైద్యులు కవిత, ఎంటిఎస్ ఎస్ నగేష్, స్థానికులు ఉప్పాడ గిరిబాబు, ఉప్పాడ ఉమాపతి, గ్రామస్తులు పాల్గొన్నారు.

బ్రహ్మాస్త్రంతో పురుగుల మాయం

విశాలాంధ్ర - కవిటి : వరికి ఆశించే గొంగళి పురుగు, ఆకుతినే పురుగుల నివారణకు బ్రహ్మాస్త్రం ఎంతో కీలకమని ప్రకృతి వ్యవసాయ ఐసీఆర్పీ స్వాతి అన్నారు. సోమవారం కవిటి మండలం ఖాజూరు గ్రామంలో బ్రహ్మాస్త్రం తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. వీటి తయారికి ఒక పాత్రలో 20 లీటర్ల నీరును తీసుకొని వేపాకు, ఉమ్మెత్త, జామ, సీతాఫలం, బొప్పాయి ఆకులను వేసుకొని 5 పొంగులు వచ్చేంతవరకు మరిగించి చల్లారాక వడబోసి 6 లీటర్ల కషాయాన్ని 200 లీటర్ల నీటిలో ఆవు మూత్రం 10 లీటర్లు కలిపి ఒక ఎకరానికి పిచికారి చేసుకోవచ్చునని రైతులకు వివరించి వారి ముందే కషాయంను తయారు చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ శ్రీదేవి, రైతులు పాల్గొన్నారు.

మందసను కరువు ప్రాంతంగా ప్రకటించాలి

విశాలాంధ్ర - మందస : మందస మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించి రైతులను ప్రభుత్వ ఆదుకోవాలని చైతన్య రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు సోమవారం తహసిల్దార్ హేమావతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు బెస్త కామేశ్వరరావు,మామిడి మాధవరావులు మాట్లాడుతూ వర్షాలు లేక సాగునీరు అందుబాటులో లేకపోవడంతో వరి పంట చేలు ఎండిపోయాయని రైతులకు పంట నష్టం అందించాలని కోరారు. మండలంలో గల నీటి వనరులైన సంకు జోడు, గోపాల సాగరం, జన్నా చెరువు, బాలిగాం చెరువుల అక్రమణలు తొలగించాలని కోరారు. ఉపాధి హామీ వనులు వ్యవసాయ భూముల అభివృద్ధికి అనుసంధానం చేయాలని, జీడి కొబ్బరి పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.పండిన వరి పంటకు గిట్టుబాటు ధర కల్పించి నేరుగా ప్రభుత్వమే రైతుల కల్లాల్లో స్వామినాథన్ కమిటీ సిఫార్సుల మేరకు కొనుగోలు చేయాలని కోరారు. తన పేరుతో రైతులు వద్ద రెండు కేజీల నుండి 10 కేజీల ధాన్యం దోచుకుంటూ దగా చేస్తున్న మిల్లర్లు పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. దామోదరసాగర్ జలాశయం కుడికాలువను వాసుదేవపురం, అచ్చుతాపురం, కుంటి కోట, కమలాపురం బాలిగాం పొడిగించాలని డిమాండ్ చేశారు. అపరాలు విత్తనాలు పెసలు మినుములు నువ్వులు చిరుధాన్యాలను 90 శాతం రాయితీకి రైతులకు అందివ్వాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో కొర్ల హేమారావు చౌదరి, డి.వీరస్వామి,చంద్రయ్య, చిన్న డొంబురు, దల్లి చంద్రశేఖర రావు, జగదీష్ తదితరులు ఉన్నారు.

కళాకారుడు ధనంజయ రెడ్డికి ఘన సన్మానం

విశాలాంధ్ర - కవిటి : మండలంలోని కపాసుకుద్ది గ్రామంలో వెలసియున్న శ్రీరామలింగేశ్వర ఆలయంలో కార్తీక మూడవ సోమవారం పురస్కరించుకొని ఆలయంలో స్వామి వారికి వేకువజాము నుండి అభిషేకాలు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం అఖండ నామ సంకీర్తనలు సంగీత కార్యక్రమంలో భాగంగా ఇచ్ఛాపురం మండలం టి.బరంపురం గ్రామానికి చెందిన ప్రముఖ జానపద సంగీత కళాకారుడు తిప్పన ధనంజయ రెడ్డికి గ్రామ పెద్దలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ధనుంజయ రెడ్డి సుమారు 25 సంవత్సరాల నుండి కళను పోషిస్తూ, కళాకారులను ఆదరిస్తూ, ఎంతో సేవ చేస్తున్నరని పాండురంగ భజన, కోలాటం, జానపదాలు సంగీతంలో వయోలిన్ కీబోర్డ్ హార్మోనియం గాత్రం వంటి అనేక రంగాల్లో విశిష్టమైన సేవలు అందిస్తూ మన ప్రాంతానికి ఎంతో ఆదర్శప్రాయంగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తోట ధర్మరాజు, చలపరాయి ఏకాంబరం, కూర్మా రావు, అర్చకులు నిరంజన్, శంకర్, తోట రామారావు, చిట్టిబాబు, కూర్మ రావు, చలపరాయి వినోద్ కుమార్, పొందల శ్రీనివాస్, జయదేవ్, గోపాల్, నియోజకవర్గ కళాకారులు, శ్రీ రామలింగేశ్వర యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలో ఉద్దానం అభివృద్ధికి ఊపిరి

విశాలాంధ్ర - వజ్రపుకొత్తూరు : ఉద్దానం అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ఊపిరిలూదుతుందని రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు బి.శశిభూషణ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దువ్వాడ హేమబాబు చౌదరి, మాజీ వైస్ ఎంపీపీ దాసరి జేజేరావు అన్నారు. విమానాశ్రయం ప్రతిపాదిత ప్రాంతాన్ని సోమవారం పరిశీలించిన అనంతరం మెట్టూరులో విలేకరులతో వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా కె. రామ్మోహన్ నాయుడు ఈ ప్రాంతానికి విమానాశ్రయం తీసుకు రావడానికి ప్రయత్నం చేయడం ఉద్దానం ప్రాంతంపై అయనకున్న చిత్తశుద్ధికి నిదర్శనమని అన్నారు. ఎమ్మెల్యే గౌతు శిరీష మొదటి సారిగా అసెంబ్లీలో అడుగుపెట్టి డెప్యూటీ స్పీకర్ తో ప్రశంసలు అందుకున్నారని, మత్స్యకార కోటాలో మంత్రి పదవి పొందిన అప్పలరాజు మత్స్యకారులకు చేసింది ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ద్వారా వికృత చేష్టలు చేయించి శునకానందం పొందారని విమర్శించారు. మాజీ మంత్రి శివాజీ హయాంలో ఆఫ్ షోర్ రిజర్వాయర్ కు రూ. 334 కోట్లు నిధులు తీసుకొచ్చారని గుర్తు చేసారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆఫ్ షోర్ పడకేసిందని, మళ్లీ ఎమ్మెల్యే శిరీష ఆఫ్ షోర్ కోసం నిధులు కేటాయించాలని అసెంబ్లీలో ప్రస్తావించడం రైతుల్లో కొత్త ఆశలు చిగురించాయన్నారు. కూటమి ప్రభుత్వం హయాంలో ఆఫ్ షోర్ పూర్తి అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ఉద్దానం జీడి పంటకు రూ.7 వేలు కూడా అందక రైతులు నష్టపోయారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇప్పుడు రూ. 14 వేలు వరకు జీడి కి మద్దతు ధర లభిస్తుంది అన్నారు. వ్యవస్థలను కూలదోసిన వైసీపీ కి ప్రజలు తగిన బుద్ధి చెప్పారు అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పి. షణ్ముఖరావు, పుక్కళ్ల ఉమామహేశ్వరరావు, సూరాడ చంద్రశేఖర్, మద్దు పూర్ణమ్మ, జ్యోతి, గుళ్ల ఈశ్వరరావు, సాంబమూర్తి, కుమారి, జ్యూలీ, తులసీదాసు, భీమారావు తదితరులు పాల్గొన్నారు.

అలుపెరుగని పోరాట యోధులు పాత్రికేయులు

విశాలాంధ్ర - కవిటి : రాత్రనక, పగలనక వార్తల సేకరణలో అలుపెరుగన పోరాట యోధులు పాత్రికేయులని కవిటి ఎంపీపీ ప్రతినిధి కడియాల ప్రకాష్ అన్నారు. జాతీయ పత్రిక వారోత్సవాలు సందర్భంగా బొరివంక ఉద్దానం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కడియాల పద్మ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఒక దేశంలో ప్రజాస్వామ్యము సక్రమంగా పనిచేస్తున్నదీ లేనిదీ తెలుసుకోవాలంటే ఆ దేశములో పత్రికా రంగాన్ని పరిశీలిస్తే చాలని, పత్రికా రంగము మీద ఎటువంటి ఆంక్షలు లేకుండా పత్రికా స్వాతంత్ర్యము అమలవుతుంటే ఆ దేశంలో ప్రజాస్వామ్య పాలనకు, చట్టబద్ధ పాలనకు ఢోకాలేనట్లేనని అన్నారు. సర్పంచ్ బెందాలం శ్రీరామ్ ప్రసాద్ మాట్లాడుతూ అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టికల్‌కు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా ఇచ్ఛాపురం నియోజక వర్గంలోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులను ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలో మొక్కలు నాటారు.క్లబ్ అధ్యక్షుడు లోట్ల దీన భందు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఉప మండలాధ్యక్షుడు పూడి నేతాజీ, బెజ్జిపుట్టుగ సర్పంచ్ ఎప్పి నారాయణ స్వామి, ఎంపీటీసీ సభ్యుడు దుద్ది సతీష్ కుమార్, బెందాలం మోహనరావు, బల్లెడ శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీముఖలింగంలో సోమవారం పోటెత్తిన భక్తజనం

విశాలాంధ్ర - జలుమూరు : దక్షిణ కాశీగా పిలవబడుతున్న శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలంలో కొలువైయున్న శ్రీ ముఖలిగేశ్వర స్వామి ని కార్తీక మసం మూడవ సోమవారం పర్వదిన సందర్భంగా ఆంధ్ర ఒడిస్సా ఇతర జిల్లాల నుండి తెల్లవారుజాముకే ముఖలింగం చేరుకుని స్వామి దర్శనానికి కోసం క్యూలైన్లో బారులు తీరారు. ఒకటి రెండు సోమవారాల్లో పెద్దగా కనిపించిన భక్తులు మూడవ సోమవారానికి వేల సంఖ్యలో తరలిరావడం అక్కడ వారికి ఆశ్చర్యం కలిగించింది. తెల్లవారుజామున గర్భగుడి ప్రధాన ముఖ ద్వారం తెరిచేసరికి మొట్టమొదట పూజా కార్యక్రమాన్ని ఆలయ శాశ్వత ధర్మకర్త పర్లాకిమిడి గజపతి మహారాజుల పేరు మీద ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం భక్తుల దర్శనం జరిగింది గర్భగుడి చుట్టూ క్యూలైన్లతోపాటు ఆలయ ఆవరణలో ఉన్న క్యూ లైన్ లో కూడా భక్తులు కోలాహలం కనిపించింది. పలు ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు సౌకర్యార్థం దేవాదాయ శాఖ తరపున ఆలయ కార్య నిర్వహణ అధికారి పి ప్రభాకర్ రావు తన సిబ్బందితో పర్యవేక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా జలుమూరు సబ్ ఇన్స్పెక్టర్ అశోక్ బాబు సిబ్బంది ఏర్పాటు చేశారు. శ్రీముఖలింగం జలుమూరు వెళ్లే ప్రధాన రహదారి పైకి జనం చేరడంతో ట్రాఫిక్‌కు కాస్త ఇబ్బంది కలిగించిందనే వమర్శలు వినిపిస్తున్నాయి.

అన్న క్యాంటీన్‌పై దుష్ప్రచారం తగదు

ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ

విశాలాంధ్ర - పలాస : పేద ప్రజల ఆకలి తీర్చేందుకు ఏర్పాటు చేసిన అన్న కాంటీన్ పై చేస్తున్న దుష్ప్రచారం తగదని ఏపీ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబురావు అన్నారు. సోమవారం కాశీబుగ్గ లోని అన్న కాంటీన్ లో అల్పాహారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లపాటు అన్యాయానికి, అక్రమానికి ఊడిగం చేయడానికి అలవాటు పడిపోయిన కొంత మందికూటమి ప్రభుత్వం చేపడుతున్న మంచి పనులను జీర్ణించుకోలేక బురద చల్లేందుకు కుట్రలు పన్నుతున్నారని మండిపడ్డారు.ఒక సాయంకాల పత్రిక అన్న క్యాంటీన్ లో హాఫ్ మీల్స్.. ఫుల్ మీల్స్ అంటూ ఓ కథనాన్ని ప్రచురించిందని, అందులో వాస్తవం లేదని స్పష్టం చేశారు. రూ.5కే మూడు ఇడ్లీ, రూ.5 కే మూడు పూరీలను అందిస్తున్నారని, ఇంకా అవసరమైన వారు మరో రూ. 5 పెట్టి కొనుగోలు చేసుకుంటున్నారే తప్ప ఇక్కడ హాఫ్, ఫుల్ అనే అంశాలకు తావు లేదని స్పష్టం చేశారు. సేవా దృక్పథంతో పేదల కడుపు నింపాలనే ప్రధాన ఉద్దేశంతో సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రారంభించారని వివరించారు. ఎమ్మెల్యే గౌతు శిరీషపైన, కూటమి ప్రభుత్వంపైన విషం చిమ్మేందుకు చేస్తున్న ఈ కుట్ర వెనుక ఎవరున్నారన్నది బహిరంగ రహస్యమని పేర్కొన్నారు. వాస్తవాలుంటే రాయడంలో తప్పులేదని, ఒకరి మెప్పు పొందేందుకు ఇటువంటి నీచానికి పాల్పడడం సమంజసం కాదని హితవు పలికారు. ఇటువంటివి పునరావృతమైతే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా పార్లమెంటరీ కార్యదర్శి పీరు కట్ల విఠల్ ఉన్నారు.

శంఖారావంకు సిద్ధం కావాలి

విశాలాంధ్ర - కవిటి : హిందూ దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు, దేవాలయాలను ప్రభుత్వ ఆధీనం నుండి తప్పించి హిందువులకు అప్పగించాలని వచ్చే ఏడాది జనవరి 5వ తేదీన విజయవాడలో జరగబోవు హైందవ శంఖారావంకు హిందువులంతా సిద్ధం కావాలని కేంద్రీయ విశ్వహిందూ పరిషత్ ప్రధాన కార్యదర్శి కె.కోటేశ్వరరావు అన్నారు. ఈ మేరకు సోమవారం కవిటిలోని కళ్యాణ మండపంలో ఇచ్ఛాపురం విశ్వహిందు పరిషత్ అధ్యక్షులు శ్రీ రాంప్రసాద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రస్తుతం హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ప్రభుత్వాలు పని చేస్తున్నాయని, హిందూ దేవాలయాలు, హిందువులను రక్షించుకునే విధంగా ప్రతీ హిందువు చైతన్యం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో లోళ్ల రాజేష్,బల్లెడ క్రిష్ణారావు, జిల్లా అధ్యక్షులు ఆనందరావు, తులసిదాస్, శ్రీరామ్ ప్రసాద్, ఆర్ఎస్ఎస్ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మందస తహసీల్దారు కార్యాలయం అవినీతిమయం

అడ్డు అదుపు లేని "రెవెన్యూ" లీలలు వారసత్వంగా సంక్రమించిన భూములు మాయం..?

విశాలాంధ్ర,పలాస/మందస: పలాస నియోజకవర్గం పరిధిలో ఉన్న మందస తహసీల్దార్ కార్యాలయం పౌర సేవలు అందించడంలో వైఫల్యం చెందుతున్నారన్న విమర్శలు బాహటంగానే వినిపిస్తున్నాయి.కార్యాలయం పరిధిలో పనిచేస్తున్న క్రింది స్థాయి ఉద్యోగులకు లంచాలు చెల్లించనిదే పనులు జరిగే పరిస్థితులు కనిపించడం లేదు.ఏళ్ల తరబడి ఈ తంతు ఇక్కడ ఆనవాయితీగా మారుతోంది.లంచాలు చెల్లించక పోతే ప్రజలు దరఖాస్తులు కూడా చెత్తబుట్టలో పడేయడమే, చింపివేయడమో జరుగుతుందని, కేవలం కలెక్షన్ల మీద ఉన్న శ్రద్ధ విధులపై కనిపించడం లేదన్న విమర్శలు ఉన్నాయి. దీనికి సంబంధించి తహసీల్దార్ కార్యాలయం పై వస్తున్న ఆరోపణలు ఇలా ఉన్నాయి.

కోర్టు ముద్దాయిలు జామిన్ కోసం ఆస్తి విలువ ధ్రువపత్రాలు మంజూరు చేసేందుకు ఒకొక్క జామీను దారుని నుంచి 5000 రూపాయలు వసూలు చేస్తున్నారు. పేద రైతులు ముటేషన్లు కోసం దరఖాస్తులు చేస్తే వేలాది రూపాయలు ముడుపులు ఇవ్వకపోతే లేని పోని సాకులు చెప్పి మంజూరు చేసుంధుకు సుముఖత చూపించడం లేదు. ఒక రైతు పేరున ఉన్న భూములు బడా రైతులు, రాజకీయ వేత్తలు పేరున మార్చేందుకు లక్షలలో సొమ్ములు కాజేస్తున్నారు. ఇలా భూములు కోల్పోయిన బాధితులు మందస మండలం లో సుమారు 150 మంది వరకు గిరిజనులు,దళితులయిన రైతులు బాధితులుగా ఉన్నారు తమ తమ భూ హక్కులను పొందేందుకు సంవత్సరాలు తరబడి తహశీల్దారు కార్యాలయం చుట్టూ కాళ్ళు అరిగేలా నిరుపేద రైతులు తిరుగు తున్నారు. వారసత్వంగా సంక్రమించిన భూములు ప్రస్తుతం ఈ బాధితుల చేతులలో లేవు.

నిరక్షరాస్యులైన ప్రజలు, కుటుంబ సభ్యులు,బంధువులకు సంబంధించి జనన మరణాలు నమోదు చేయరు. సకాలంలో నమోదయిన జనన మరణ ధ్రువపత్రాలు కావాలన్న 5000రూపాయలు లంచం చెల్లించకపోతే అంతే సంగతులు. రైతు భూమి కొలతలు కోసం గ్రామాల్లోకి వెళ్ళే సర్వేయర్లకు ఎకరా భూమికి ఒక్కొక్క రైతు 4000 రూపాయలు చెల్లించాల్సిందే. డబ్బులు చెల్లంచకపోతే భూమి నిర్ధారణ జరగదు. సర్వేయర్లు భూమి కొలతలకు వచ్చే పరిస్థితి ఉండదు.రైతులకు పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయాలన్నా భూమి తగ్గట్టుగా రేటు ఉంటుందిక్కడ.పట్టాదారు పాసు పుస్తకం పొందాలంటే సుమారు ఇరవై వేల రూపాయలు వరకు భూ యజమానికి ఖర్చు అవుతుంది.ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేని లే అవుట్ లు గ్రామాల్లో వెలుస్తున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులు నుంచి అక్రమంగా ఇళ్ళ స్థలాలు ,డబ్బులు పొందుతున్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. కులం, ఆదాయం, ఓబీసీ సర్టిఫికెట్లు కావాలన్నా మధ్య దళారులు ద్వారా డబ్బులు ఇస్తే పనులు వేగంగా అవుతుంటాయి.

ఇకపోతే ఫ్యామిలీ మెంబర్స్ సర్టిఫికెట్ కావాలంటే 4000 రూపాయలు వరకు ఖర్చులు పెట్టాల్సిందే. ఇలా ఇక్కడ ప్రతీ సర్టిఫికెట్ కు లంచాలు చెల్లించేనిదే పనులు జరగవు.ఇదొక అవినీతి కార్యాలయంగా తయారైందని ప్రజలు బాహాటంగానే విమర్శిస్తున్నారు. అధికారుల అవినీతికి కళ్ళెం వేసేదెప్పుడో అని ఎదురుచూస్తున్నారు.

బాలికలు మరింత ధీటుగా రాణించాలి

- కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు
- మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా ఉమెన్ ఇన్ ఏవియేషన్ డే

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: ప్రపంచ వ్యాప్తంగా కేవలం 5శాతం మంది మాత్రమే మహిళా పైలెట్లు ఉండగా, దేశంలో 15శాతం మంది ఉండటం గమనార్హమని కేంద్ర పౌర విమానయాన శాఖా మంంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. దీనిని 25 శాతానికి పెంచడమే తన లక్ష్యమని ప్రకటించారు. అకాశంలో సగం అనే నినాదం నుంచి అవకాశాల్లో కూడా సగం అనే దిశగా యువతులు మరింత ధీటుగా సన్నద్ధం కావాలని ఉమెన్ ఇన్ ఏవియేషన్ ఇండియా ఆధ్వర్యంలో శ్రీకాకుళం మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించిన ఉమెన్ ఏవియేషన్ డే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, మాట్లాదారు. చిన్నప్పుడు ఆకాశంలో విమానం చూసి, ఆనందించిన ప్రతి ఒక్కరూ.. అదే విమానాయన రంగంలో పని చేస్తే వచ్చే అనుభూతిని తెలుసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. శ్రీకాకుళం జిల్లా ప్రజలు ఎక్కడ ఉన్నా కష్టపడి పని చేసే లక్షణం ఉన్నవారని, దీనికి మరింత నైపుణ్యం జోడిస్తే జీవిత లక్ష్యంలో రాణించ వచ్చని తెలిపారు. ఉన్నత కలలు కనడంతో పాటు వాటిని సాకారం చేసుకోవడానికి కూడా ఉన్నతమైన కృషి ఉండాలన్నారు. జీవితంలో ఉన్నత లక్షణం కలిగి ఉండటంతో పాటు వాటిని సద్వినియోగం చేసుకోవాలని, మరింత ధీటుగా రాణించాలని సూచించారు.

అవకాశాలను అందిపుచ్చుకోవాలి...

భేటీ కీ ఉడాన్... దేశ్ కా స్వాభిమాన్ అనేది విమానయాన శాఖ ధ్యేయమని, యువతులను విమానయాన శాఖలోని మరిన్ని రంగాల్లో ప్రోత్సహించేందుకు సహకారం అందిస్తున్నామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టుతో పాటు మూలపేట పోర్టు సమీపంలో మరో విమానాశ్రయం నిర్మాణంతో జిల్లాలోని యువతీ, యువకులకు ఎన్నో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. పైలెట్, ఎయిర్ హెూస్టెస్, కస్టమ్స్, ఇంజినీరింగ్, ఇమ్మిగ్రేషన్ సహా ఎన్నో విభాగాల్లో మహిళలకు గల అవకాశాలను వివరించారు. దీనిపై దేశవ్యాప్తంగా 30 నగరాల పరిధిలో దాదాపు 30వేల మంది విద్యార్థినులను కలిసి, అవగాహన కల్పిస్తున్న ఉమెన్ ఇన్ ఏవియేషన్ సభ్యులను అభినందించారు. కలెక్టర్ స్వప్నిల్ దినకర్ మాట్లాడుతూ... జిల్లాలోని విద్యార్థులను విమానయాన రంగం వైపు ప్రోత్సహించేలా వినూత్న కార్యక్రమం నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేశారు. సంస్థ ఉపాధ్యక్షురాలు కమల చక్రవర్తి, సభ్యులు అంజలి చౌహాన్, అర్చన, కీర్తి తివారి తదితరులు అతిథులను గౌరవంగా సత్కరించారు. అంతకు ముందు ఎన్‌సీసీ విద్యార్థినుల నిర్వహించిన గార్డ్ ఆఫ్ ఆనర్, గౌరవ కవాతు స్వీకరించారు. "అమ్మ పేరుతో ఒక మొక్క' కార్యక్రమంలో భాగంగా గాంధీ విగ్రహం వద్ద మొక్క నాటారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సూర్యచంద్ర రావు, టీడీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు మెండ సుజాత, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు మెండ దాస్ నాయుడు, నాయకులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైసిపి నేత దువ్వాడ శ్రీనుపై జనసేన ఫిర్యాదు

విశాలాంధ్ర-టెక్కలి: ప్రస్తుత వైసిపి టెక్కలి నియోజకవర్గ నాయకులు ఎమ్మెల్సీగా కొనసాగుతున్న దువ్వాడ శ్రీనివాస్ ఇటీవలే 2019లో వైసీపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన దగ్గర నుండి 2024లో కూటమి ప్రభుత్వం ఏర్పాటు అయిన వరకు వివిధ సందర్భాలలో అప్పటి ప్రతివక్ష నాయకులు నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత కొణిదల పవన్ కళ్యాణ్‌పై వారు చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ సోమవారం టెక్కలి నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ కణితి కిరణ్ కుమార్ జనసేన సైనికులతో కలిసి పోలీస్ స్టేషన్లో దువ్వాడ శ్రీనివాసపై ఫిర్యాదు చేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ వివాహాల పైన, వారి వ్యక్తిగత జీవతంపై చాల నీచమైన, సభ్య సమాజం సిగ్గు పడే విదంగా పరుష పదజాలంతో నానా దుర్భాషలాడుతూ దూషించడం సరికాదని, బాధ్యతగల ప్రజా ప్రతినిధి స్థానంలో ఉంటూ, రాజ్యాంగం మీద ప్రమాణం చేసి, రాజ్యాంగం ఇచ్చిన విలువలను కాపాడుతానని చెప్పి ఇలా ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా అధ్యక్షులు వారిపై ఇటువంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం అత్యంత విచారకరం అని మండిపడ్డారు. ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలు పై అధ్యక్షులు పవన్ కళ్యాణ్ వ్యక్తిగత ప్రతిష్టకు బంగం కలిగించే విధంగా ఉండటం వలన మేము నేడు దువ్వాడ శ్రీనివాస్ పై పిర్యాదు చేస్తున్నామని కణితి కిరణ్ కుమార్ తెలిపారు. ఈ ఫిర్యాదు పై వెంటనే విచారణ జరిపి దువ్వాడ శ్రీను పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో టెక్కలి నియోజకవర్గ నాలుగు మండలాల నాయకులు గవరయ్య, కుమారస్వామి, త్రివేణి, రమణ, భాస్కర్, నరేష్, శోభన్, నాగ, అశోక్, గణేష్, శ్యామ్, వినోద్, అప్పలస్వామి, స్వాధీన్, జగదీశ్, హరి తదితరులు పాల్గొన్నారు.

క్రిమినల్ కేసులపై ప్రత్యేక దృష్టిసారించండి

- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జూనైద్ అహ్మద్ మౌలానా

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: లోక్ అదాలత్‌లో క్రిమినల్ కేసులపై దృష్టి సాధించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జూనైద్ అహ్మద్ మౌలానా అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికారి సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవఅధికారి సంస్థ స్థానిక జిల్లా కోర్టు భవనం నందు జిల్లా పోలీసు ఆధికారులతో, ఎక్సైజ్ అధికారులతో, లేబర్ అధికారులతో, విద్యుత్ శాఖ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. డిసెంబర్ 14వ తేదీ జరుగనున్న లోక్ ఆధాలాత్ లో రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, ఎక్సైజ్ కేసులను ఎక్కువ చేయాలని కోరారు. అలాగే జైల్లో గల ముద్దాయిలు గురించి చర్చిస్తూ వారి యొక్క స్థితిగతులను త్వరితగతిన పరిష్కారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 1వ అదనపు జిల్లా జడ్జి వి. భాస్కర రావు, 4వ అదనపు జిల్లా జడ్జి ఎస్ ఎం ఫణి కుమార్, జిల్లా కార్యదర్శి న్యాయ సేవాధికార సంస్థ ఆర్.సన్యాసి నాయుడు, ప్రిన్సిపల్ సివిల్ జడ్జి కె.ఎల్.వి హిమబిందు, ఎక్సైజ్ అధికారులు, పబ్లిక్ ప్రోసెక్యూటర్స్, జైలు అధికారులు పాల్గొన్నారు.

26న రాజ్యాంగ దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-టెక్కలి: 26న రాజ్యంగ దినోత్సవ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రాజ్యంగ హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు కోరారు. ఈ మేరకు స్థానిక అంబేద్కర్ జంక్షన్‌లో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 77 ఏళ్ల స్వాతంత్ర భారతావనికి ప్రస్తుత పాలకుల ఏలుబడిలో ప్రజాస్వామ్యానికి లౌకిక తత్వానికి, సామాజిక న్యాయానికి, ప్రమాదం పొంచి ఉన్నదని రాజ్యాంగ సమీక్ష పేరుతో రాజ్యాంగ మౌలిక స్వరూపాన్ని, ధర్మాన్ని, ప్రస్తుత పాలకుల చేరిపివేయాలని చూస్తున్నారని, దానికి తూట్ల పొడిచి పార్లమెంటరీ విధానాన్ని రూపుమావి కేంద్రీకృత ఆర్థిక తరహా పాలన స్వతంత్ర దేశంలో ప్రవేశపెట్టాలని, తాజాగా పాలకుల పావులు కదుపుతున్నారని, ప్రజాస్వామ్య వ్యవస్థలో సాధ్యము కానీ ఒకే దేశం ఒకే ఎన్నికలు నినాదంతో జెమిలి ఎన్నికలు జరపాలని దుందుడుగా ముందుకు పోతున్న కేంద్రంలో ఉన్న బిజెపి మతోన్మాద పార్టీలను ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని, ఆ నేపథ్యంలో భారతదేశం మొత్తం నవంబర్ 26 తేదీన రాజ్యాంగ దినోత్సవం జరుపుకోవాలని రాజ్యాంగ హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజ్యాంగ హక్కులు పరిరక్షణ వేదిక నాయకులైన కులనిర్మూలన పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బెలమర ప్రభాకరవు, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు కోత ధర్మారావు, ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన షణ్ముఖరావు, రాము, వెంకటరావు లక్కోజి కేశవరావు, తులసి ఇందిరమ్మ, వెంకటమ్మ, సిమ్మమ్మ, జడ్డెమ్మ సాయమ్మ, త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

అధైర్య పడవద్దు అండగా ఉంటాం

- తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్

విశాలాంధ్ర-అరసవల్లి: అరసవిల్లిలో ఆదివారం రాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన బాధితులు అధైర్య పడవద్దని ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ అన్నారు. సోమవారం ఆమె అరసవిల్లిలోని అగ్నిప్రమాద బాధితులని కలుసుకొని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆమె బియ్యము ఇతర నిత్యవసర సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎండల మల్లన్న ఆలయంలో పోటెత్తిన భక్తులు

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలో రావివలస గ్రామంలో వెలిసినటువంటి శ్రీ ఎండల మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో కార్తీకమాస పర్వదిన 3వ సోమవారం సందర్భంగా భక్తులు పోటెత్తారు. ఎండల మల్లన్న దర్శించుకోవడానికి జిల్లా నలుమూలల నుండి ఉత్తరాంధ్ర, ఒడిస్సా ఇతర రాష్ట్రాల నుండి తరలివచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగమంతా ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. దేవాదాయశాఖ అధికారి గురునాథ్ రావు పర్యవేక్షణలో భక్తులుకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకునేలా అన్ని ఏర్పాట్లను చేశారు. ఆలయ పరిసరాలు శివనామస్మరణతో మార్మోగింది. ఎలాంటి ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సీఐ అంబటి విజయ్ కుమార్ పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దర్శనం అనంతరం భక్తులకు అక్కడక్కడ అయ్యప్ప స్వాములు, స్వచ్ఛంద సంస్థలు భక్తుల కోసం ఉచిత ప్రసాదం, మజ్జిగ పంపిణీ చేశారు. దేవాదాయ శాఖ అధికారులు, పోలీస్ సిబ్బంది, నాయకులు, ఆలయ అర్చకులు, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.